ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 335 | పేజీలు: 5 | వెల: రూ.3/- | గురువారం 13 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# అభివృద్ధి వైపు తెలంగాణ అడుగులు

రైతుల అభివృద్ధికి అనేక రకాల చర్యలు
రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాల అమలు
రికార్డుస్థాయిలో
260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి
తెలంగాణ అభివృద్ధిలో
రైతుల భాగస్వామ్యం ఉంది
గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచింది
యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
తెలంగాణ అసెంబ్లీలో
గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగం
సభకు హాజరైన విపక్షనేత కెసిఆర్



హైదరాబాద్, మార్చి 12 (ప్రభాత ఉదయం): అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పతి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం ..మిగతా 2లో




## ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం

ప్రైవేటు రంగంతో పోటీపడలేక పోతున్నారు
విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం
లెక్చరర్లు కళాశాలను తీర్చిదిద్దాలి
గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం
అధికారంలోరి రాగానే 55 రోజుల్లో నియామకాలు
ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సిఎం రేవంత్

హైదరాబాద్, మార్చి 12 (ప్రభాత ఉదయం): తెలంగాణలోని ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూనియర్ లెక్చరర్ల మీద ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వేగంగా చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని.. కానీ తాము మాత్రం 55 రోజుల్లోనే నియామకాలు పూర్తి చేశామని రేవంత్ చెప్పుకొచ్చారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, ..మిగతా 2లో



## డిలిమిటేషన్‌పై త్వరలో అఖిలపక్షం: భట్టి

హైదరాబాద్, మార్చి 12 (ప్రభాత ఉదయం): నియోజకవర్గాల పునర్విభజనపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి.. రాజకీయ పార్టీలకు ఆయన బహిరంగ లేఖ రాశారు. క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయం ప్రకారం నియోజకవర్గాల పునర్విభజనపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలనుకుంటున్నట్లు లేఖలో పేర్కొన్నారు. 'జనాభా ప్రాతిపదికన జరగబోయే నియోజకవర్గాల

గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా

## గవర్నర్ ప్రసంగం

గవర్నర్ చేత అన్నీ అబద్ధాలు చెప్పించారు
పంటలు ఎండుతున్నా ఎక్కడా ప్రస్తావన లేదు
మీడియా పాయింట్ వద్ద కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్, మార్చి 12 (ప్రభాత ఉదయం): గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. 'గత 15నెలల పేలవమైన, అట్టర్‌పాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునేవిధంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందని భావించాం. ఇది గవర్నర్ ప్రసంగం లేదు. ఒకమాటలో చెప్పాలంటే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా లేదు. గవర్నర్ నోటి వెంట ఒకటికాదు రెండు చాలా అబద్ధాలు చెప్పించారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై బాధపడుతున్నాం. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్ల ఈ రోజు రాష్ట్రంలో రైతాంగం ఆందోళనలో ఉందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతున్నయ్. ఇప్పటికే 480 పైచీలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కనీసం ఒక మాట రైతులకు స్వాంతన చేకూర్చే, ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి వస్తుందేమోననని ఆశించాం. పంటలు ఎండిపోకుండా కాపాడుతాం. పంటలకు నీరు ఇస్తాం. బుద్ధి ..మిగతా 2లో



అసెంబ్లీ సమావేశాలకు

## కేసీఆర్ హాజరు

స్వాగతించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

హైదరాబాద్, మార్చి 12 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి హాజరయ్యారు. దాదాపు 50 నిమిషాలు ముందుగానే అసెంబ్లీకి వచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్వాగతం పలికారు. అయితే గత పదిహేను నెలలుగా ప్రధాన ప్రతిపక్షనేతగా కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదన్న విమర్శల నేపథ్యంలో.. ఈసారి అసెంబ్లీకి హాజరుకావాలని నిర్ణయించుకున్నారు. . ఇందులో భాగంగా 50 నిమిషాలు ముందుగానే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్.. ముందుగా అసెంబ్లీ ఇన్నర్ లాబీలోని బీఆర్ఎస్ఎల్పీలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అధినేత సమావేశమయ్యారు. అయితే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినా పలువు పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలు సమయానికి సభకు రాలేదు. మంగళవారం జరిగిన ఎల్పీ సమావేశంలో బీఆర్ఎస్ సభ్యులంతా ముందుగానే అసెంబ్లీకి రావాలని కేసీఆర్ ఆదేశించిన విషయం ..మిగతా 2లో

# మార్చి 27 వరకు అసెంబ్లీ సమావేశాలు



17,18 తేదీల్లో బిసి రిజర్వేషన్లపై చర్చ
19న బడ్జెట్..21, 22 తేదీల్లో చర్చ
బిఎసి సమావేశంలో నిర్ణయం

హైదరాబాద్, మార్చి 12 (ప్రభాత ఉదయం): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మార్చి 27 వరకు జరుగుతాయి. 14న హోలీ, 16న ఆదివారం, 20, 23న సెలవులు ఉన్నాయి. ఈ నాలుగు రోజులు మినహాయించి 12 రోజులు సమావేశాలు జరగబోతున్నాయి. చాలా రోజుల తర్వాత మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటారని కెటిఆర్ ఇప్పటికే ప్రకటించారు. అటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును 15వ తేదీన ప్రవేశపెట్టబోతోంది. 17, 18వ తేదీల్లో బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేకంగా చర్చలు జరుపుతారు. కీలకమైన బడ్జెట్ ను 19వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెడుతారు. 20వ తేదీన సెలవు కాబట్టి 21, 22వ తేదీల్లో ..మిగతా 2లో

20 రోజులపాటు

## అసెంబ్లీ జరపాలి

బిఎసి సమావేశంలో డిమాండ్ చేశాం
మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడి

హైదరాబాద్, మార్చి 12 (ప్రభాత ఉదయం): కనీసం 20 రోజులు అసెంబ్లీ నడపాలని బీఏసీలో డిమాండ్ చేశామని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. బీఏసీ సమావేశం తర్వాత మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాజీ మంత్రి మాట్లాడుతూ.. ప్రశ్నా పత్రాలు లీక్ అయినట్లు.. అసెంబ్లీ బిజినెస్ ముందే లీక్ అవటంపై అభ్యంతరం తెలిపామన్నారు. ప్రతిపక్షాలకు మైక్ ఇవ్వొద్దని సీఎం స్వయంగా స్పీకర్‌ను బుల్డోజ్ చేస్తున్న విషయాన్ని బీఏసీలో లేవనెత్తామని తెలిపారు. సంఖ్యా బలాన్ని బట్టి బీఆర్ఎస్‌కు సభలో సమయం ఇవ్వాలని కోరామన్నారు. తమ విజ్ఞప్తికి అంగీకారం తెలిపారన్నారు. రైతాంగ సమస్యలు, తాగు సాగు నీటి సమస్యలపై చర్చించాలని కోరామని.. వివిధ ప్రాజక్టులు కూలిపోవటంపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశామన్నారు. మంత్రులు సభకు ప్రిపేర్ అయ్యి రావాలని కోరామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి స్పీకర్ చొరవ తీసుకుని నిధులు ఇప్పించాలని ..మిగతా 2లో



## గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా

# గవర్నర్ ప్రసంగం

మొదటి పేజీ తరువాయి...

తెచ్చుకున్నాం. ఇకనైనా బుద్ధితో మెదులుతామని చెప్పి ఒక్క మాట చెబుతారని అనుకున్నాం. వారి నోటివెంట ఒక్క మాట రాలేదు. అసలు ఈ రోజు వరకు రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరుగలేదు. దీనిపై పోయిన శాసనసభలో ప్రభుత్వాన్ని అడిగినం. సీఎం సొంత ఊరికి పోదామా? సొంత నియోజకర్గానికి పోదామా? ప్లేస్, సమయం మీ ఇష్టం.. ఊరు మీష్టం అని చెప్పాం. ఒక ఊరిలో వందశాతం రుణమాఫీ జరిగితే మేం అందరం రాజీనామా చేస్తామని చెప్పాం. కానీ, మళ్లీ ఈ రోజు గవర్నర్ నోటివెంట రుణమాఫీ అయిపోయింది.. లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నరని గవర్నర్‌తో అబద్దాలు చెప్పించి.. గవర్నర్ స్థాయిని సైతం దిగజార్చి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని, నీచత్వాన్ని బయటపెట్టుకుంది' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. పెట్టుబడి సాయం అందని రైతులు, రుణమాఫీ కాక.. కేసీఆర్ హయాంలో ఉన్న రైతుబంధును సైతం కనీసం అమలు చేసే పరిస్థితి లేక ఆగమాగమైపోతుంటే.. రైతుబంధు మొత్తం అందింది.. అది మాత్రమే కాకుండా రైతు కూలీలకు సహాయం చేస్తున్నామని గవర్నర్ నోటి వెంట అబద్దాలు చెప్పించడమంటే గవర్నర్‌కు కూడా అవమానం. గవర్నర్ దీన్ని గుర్తించాలి. సాగునీటి సంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతుంది. కేసీఆర్‌పై ద్వేషంతో, బీఆర్‌ఎస్‌పై గుడ్డి కోపంతో మేడిగడ్డకు మరమ్మతులు చేయకుండా 15నెలలు ఎండపెట్టడం వల్ల గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎండిపోతున్న ప్రతి ఎకరా పంటకు బాధ్యత తీసుకోవాల్సింది రేవంత్‌రెడ్డి అనే ఈ ముఖ్యమంత్రి. రేవంత్‌రెడ్డి అనే చేతగాని ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి. పంట ఎండిపోయి రైతులు అవస్థలుపడుతున్న రైతులు.. పంటలకు నిప్పుపెట్టుకుంటున్నరు రైతులు, పొలాల్లో గొర్రెలు మేకలను మేపుతున్న రైతులు గవర్నర్ ప్రసంగం నుంచి ఒక్క మాట కోసం ఇవాళ ఎదురుచూశారు. మేం పంటలు ఎండిపోకుండా కాపాడుతాం.. మేం ఉన్నాం.. ఈ ప్రభుత్వం మీకు భరోసా ఇస్తుంది. మేడిగడ్డను రిపేర్ చేస్తాం. ఇన్నిరోజులు కేసీఆర్‌పై కోపంతో తప్పు చేశామని ప్రాయశ్చిత్తం చేసుకుంటరనుకున్నామని.. కానీ, ఆ సోయి ఈ ప్రభుత్వానికి లేదు. కనీసం ఒక మాట మాత్రంగా కూడా ఎండుతున్న పంటలు, సాగునీటి సంక్షోభం.. 480 మంది రైతుల ఆత్మహత్యలపై ఒక్కమాట మాట్లాడకపోవడం అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యతలు ఎట్ల ఉన్నయో దీన్ని బట్టే తెలుసుకోవచ్చని అంటూ కేటీఆర్ విమర్శించారు.



## మార్చి 27 వరకు

# అసెంబ్లీ సమావేశాలు

మొదటి పేజీ తరువాయి...

బడ్జెట్ మీద చర్చిస్తారు. 24 , 25, 26వ తేదీల్లో పద్దులపై చర్చలు జరుపుతారు. చివరగా 27వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశ పెడుతారు. ఈ సమావేశాలు అత్యంత కీలకం కానున్నాయి. ఎందుకంటే బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం బీసీలంతా ఎదురు చూస్తున్నారు. ఈ బిల్లులో బీసీ రిజర్వేషన్ల కోటాపై స్పష్టత వస్తే కీలక పరిణామాలు చోటుచేసుకుంటాయి. అంతే కాకుండా కేసీఆర్ ఓడిపోయిన తర్వాత మొదటిసారి అసెంబ్లీలో ప్రసంగించబోతున్నారు. ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానాలు చెప్పాలని రేవంత్ ప్రభుత్వం కసరత్తులు స్టార్ట్ చేసింది. కాబట్టి గతంలో జరిగిన సమావేశాల కంటే ఈ సమావేశాలు మరింత వేడెక్కడం ఖాయం. స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ అధ్యక్షతన జరిగిన బిఎసి సమావేశంలో అసెంబ్లీ పనిదినాలపై చర్చించారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈనెల 27 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. గురువారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టి.. దానిపై చర్చించి ఆమోదం తెలుపనున్నారు. అలాగే 14న హోలీ పండుగ నేపథ్యంలో సెలవు ప్రకటించారు. 16న ఆదివారం. 17న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చర్చించనున్నారు. 18న బీసీ కులగణన, రిజర్వేషన్లపై చర్చ జరుగనుంది. 21నబడ్జెట్‌పై చర్చించనున్నారు. అలాగే మూడు రోజుల పాటు పద్దులపై చర్చ జరుగనుంది. 27న ద్రవ్యవినిమయ బిల్లుకు ఆమోదం తెలుపుతారు. దాదాపు 11 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. కనీసం 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్ దృష్టికి బీఆర్‌ఎస్ నేతలు తీసుకెళ్లారు. అయితే ఈనెల 27 వరకు సభను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే బీఆర్‌ఎస్ నుంచి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బిజెపి నుండి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు.

# అభివృద్ధి వైపు తెలంగాణ అడుగులు

మొదటి పేజీ తరువాయి...



గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢ సంకల్పానికి గుర్తు తెలంగాణ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని, వరికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ వివరించారు. ఘనమైన సంస్కృతి నిలయం తెలంగాణ అని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారన్నారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నామన్నారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ అని అన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన కొనసాగుతోందని గవర్నర్ వెల్లడించారు. ల్గ÷తులకు మద్దతివ్వడం, వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. దేశంలోనే ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని.. ఇదే రైతుల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 23.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు.

ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు, మహిళలు, యువతకు అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని పేర్కొన్నారు. తెలంగాణ పురోగమించడమే కాదు.. రూపాంతరం చెందుతోందన్నారు. సమ్మిళిత, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ విజన్‌తో పని చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సమృద్ధికి దిక్సూచిగా ఉండేలా తెలంగాణ నమూనా ఉండాలని, తెలంగాణ భౌగోళిక పాత్రమే కాదు.. ఒక భావోద్వేగమన్నారు. తెలంగాణ స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు అన్నారు.రైతుల స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తోందన్నారు. 260లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఇది మన రైతుల స్థిరత్వం, అంకిత భావానికి ఓ సాక్ష్యమన్నారు. రూ.2లక్షల పంట రుణమాఫీని అమలు చేస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఇది ప్రభుత్వం చేసిన వాగ్దానాల నిర్దిష్ట కాల అమలుకు సాక్ష్యమన్నారు. రైతు భరోసా కింద నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత లభిస్తోంది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అగ్రశ్రేణి శిక్షణ అందుతోంది. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెచ్చాం. గతేడాది 55 వేల మందిగా పైగా యువత పభుత్వోద్యోగాలు పొందారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించాం. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నామని గవర్నర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ గురువారానికి వాయిదా పడింది. సమావేశాలకు ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో విపక్ష సభ్యులు నిరసనలు వ్యక్తం చేశారు.



# ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం

మొదటి పేజీ తరువాయి...

240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు పరిష్కరిస్తున్నా మన్నారు. తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలతో గవర్నమెంట్ విద్యాలయాలు పోటీ పడలేకపోవడం బాధాకరం అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువు చెప్పే వారికన్నా గవర్నమెంట్ లెక్చరర్లకే ఎక్కువ నాలెడ్జ్ ఉందని.. అయినా రిజల్ట్ వారికంటే తక్కువ రావడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలను తీర్చి దిద్దాలని చెప్పుకొచ్చారు. ఒక ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం వస్తే..ఆ కుటుంబ భవిష్యత్ మారిపోతుందని.. వారి కష్టాలన్నీ తొలగిపోతాయని వివరించారు. భవిష్యత్ లో మరిన్ని నోటిఫికేషన్లు ఇచ్చి తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడటంలో నిరుద్యోగుల పాత్ర కీలకం అని గుర్తు చేశారు.ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్‌తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించబోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్-2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు. కొంతమంది స్ట్రెచర్ స్ట్రెచర్ అని మాట్లాడుతున్నారని.. స్ట్రెచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రెచర్ మీదకు వెళ్లారన్నారు. స్ట్రెచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే? దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. 'అబద్దాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. ఎంతసేపు సీఎం కుర్చీని లాక్కుంటామంటే ఎలా.. నన్ను పనిచేయనివ్వాలి కదా మీరు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, కేశవరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, సిఎస్ శాంతికుమారి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# డిలిమిటేషన్‌పై త్వరలో అఖిలపక్షం: భట్టి

మొదటి పేజీ తరువాయి...

పునర్విభజనతో తెలంగాణకు ప్రమాదం. జరగబోయే నష్టం గురించి అన్ని పార్టీలను ఆహ్వానించి చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఏర్పాటు చేస్తున్న ఈ సమావేశానికి అన్ని పార్టీలు హాజరుకావాలి. ప్రతి పార్టీని ప్రత్యేకంగా ఆహ్వానిస్తాం. త్వరలోనే భేటీకి సంబంధించిన తేదీ, వేదిక ప్రకటిస్తాం' అని లేఖలో పేర్కొన్నారు.

## 20 రోజులపాటు

# అసెంబ్లీ జరపాలి

మొదటి పేజీ తరువాయి...

కోరినట్లు చెప్పారు. నదీ జలాల వినియోగంలో విఫలం రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఏసీలో చెప్పామన్నారు. ఏపీ నీళ్ళు తరలించుకుపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూసిందని విమర్శించారు. బిల్లులు చెల్లింపుకు 20 శాతం కమిషన్ విషయాన్ని అసెంబ్లీలో చర్చించాలని కోరినట్లు తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవటం చర్చించాలని, బార్స్, వైన్స్, బెల్ట్ షాపులు పెంచటంపై చర్చించాలని కోరినట్లు చెప్పారు. ఎల్ఆర్ఎస్ ఉచిత హామీపై చర్చ జరపాలని డిమాండ్ చేశామన్నారురు. కాళేశ్వరం ప్రాజెక్టును కూలిన పిల్లర్‌ను కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని బీఏసీలో చెప్పామన్నారు. నిరుద్యోగభృతి, జాబ్ క్యాలెండర్ పై అసెంబ్లీలో చర్చించాలని బీఏసీలో కోరినట్లు హరీష్ రావు వెల్లడించారు.



## గవర్నర్ ప్రసంగంలో

# కొత్తదనం ఏమీ లేదు

### గ్యారెంటీలపై గాంధీ కుటుంబం హామీ ఇవ్వాలి.. ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, మార్చి 12(ప్రభాత ఉదయం) గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గాంధీ కుటుంబానికి కేవలం ఎన్నికల సమయంలోనే తెలంగాణ గుర్తొస్తుందా ? అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం విఫలమవుతున్న నేపథ్యంలో గాంధీ కుటుంబం బాధ్యత తీసుకోవాలన్నారు. గాంధీ కుటుంబం సంతకాలు చేసిన గ్యారెంటీలను చూసే ప్రజలు ఓట్లు వేశారని.. స్థానిక కాంగ్రెస్ నాయకులను చూసి ప్రజలు ఓట్లు వేయలేదన్నారు. బాధ్యత తీసుకొని గాంధీ కుటుంబం తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాల న్నారు. గవర్నర్ ప్రసంగాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. ఎన్నికల సమయంలో గాంధీ కుటుంబం వచ్చి ఇచ్చిన హామీల అమలుపై ప్రస్తావనే లేదని.. అబద్దాలనే మళ్లీ అందమైన భాషలో చెప్పే ప్రయత్నం చేశారని విమర్శించారు. సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఎండగడుతామన్నారు. రూ.లక్షా50వేల కోట్ల అప్పులు చేసినా ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీని విస్మరించిందని మండిపడ్డారు.

# అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరు



మొదటి పేజీ తరువాయి...

తెలిసిందే. అయినప్పటికీ ఆ పార్టీలోని పలువురు సభ్యులు మాత్రం తీరుమార్చుకోని పరిస్థితి.మరోవైపు బీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో ప్రతిపక్షనేత కేసీఆర్‌ను అశ్వారావుపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణ కలి శారు. మర్యాదపూర్వకంగానే కేసీఆర్‌ను కలిశానని కాం గ్రెస్ ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గతంలో ఆదినారాయణ బీఆర్‌ఎస్‌లో పనిచేశారని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. అయితే అసెంబ్లీ లాబీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో మాజీ మంత్రి కేటీఆర్ (ఈనీసప।స ఓతినితిబబి।స ఐ÷ుఖీ) ముచ్చటించారు. ముఖ్యమంత్రి పేరు ఏంటంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణను అడిగారు కేటీఆర్. రేవంత్ రెడ్డి అంటూ ఎమ్మెల్యే సమాధానం ఇచ్చారు. అయితే బీఆర్‌ఎస్ ప్రోడక్ట్ కాబట్టి సరైన సమాధానం చెప్పారంటూ కేటీఆర్ టీజ్ చేశారు. అయితే 2014 ఎన్నికల్లో అశ్వారావుపేట నుంచి బీఆర్‌ఎస్ తరవున ఆదినారాయణ పోటీ చేసిన విషయం తెలిసిందే.

# యేసయ్యను వెంబడించే వారు ఆయన మనస్సు కలిగి ఉండాలి: డాక్టర్ విమల రెడ్డి



డాక్టర్ విమల రెడ్డిని సన్మానిస్తున్న రాజేంద్రనగర్ పాస్టరమ్మల ఫెలోషిప్ ప్రతినిదులు



సమావేశంలో పాల్గొన్న పాస్టరమ్మల ఫెలోషిప్ సభ్యులు



మాట్లాడుతున్న డాక్టర్ విమల రెడ్డి

బుద్వేల్, మార్చి12(ప్రభాత ఉదయం): యేసయ్య ను వెంబడించేవారు ఆయన మనస్సు కలిగి నడుచుకోవాలని క్రిస్టియన్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ అఫ్ ద ఎవాంజలికల్ ఫెలోషిప్ ఆఫ్ ఇండియా తెలుగు విభాగం అధ్యక్షురాలు డాక్టర్ విమల రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ పాస్టరమ్మల ఫెలోషిప్ ప్రధమ వార్షికోత్సవ వేడుకలు, మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం ఉప్పర్ పల్లి లోని హొరేబు ప్రార్ధన మందిరంలో పాస్టర్ పి.అనురాధ అధ్యక్షతన జరిగాయి. ఈ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న డాక్టర్ విమల రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో ఉన్న వారికి భిన్నంగా మాదిరి కరమైన జీవితాన్ని క్రైస్తవులు జీమిచాలన్నారు. చెడుకు దూరంగా ఉండాలన్నారు. మంచి తల్లిగా, భార్యగా, సేవకురాలుగా, సంఘాన్ని నడిపించే వ్యక్తిగా ఆదర్శవంతమైన జీవితాన్ని జీవించాలన్నారు. పాస్టరమ్మల ఫెలోషిప్ వార్షికోత్సవాల సందర్భంగా పాస్టర్ ఎస్.యేసుమణి, పాస్టర్ కె.స్పందన, పాస్టర్ ఫీభే, పాస్టర్ స్వర్ణ రాజా రాం లు ఆరాధనలో నడిపించారు. పాస్టర్ లీనా దేవదాస్, పాస్టర్ హెబ్సీ బాస్కర్, పాస్టర్ పద్మమ్మ, పాస్టర్ పావణి ప్రణీత్ లు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా వాక్య పరిచయ చేసిన డాక్టర్ విమల రెడ్డిని కమిటీ తరపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు రెవరెండ్ పి స్వర్ణకుమార్. ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె సుందర్ పాల్ లు పాల్గొని ప్రార్థనలు చేశారు.



## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి12(ప్రభాత ఉదయం) ధరూర్ మండలం జాంపల్లి మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠశాలకు హాజరై విద్యార్థులకు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు డిఇఓ, ఎంఇఓ, హెచ్ఎంగా, ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. మంచిగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరుమాల



రేవతి సూచించారు

## నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

కొత్తకోట, మార్చి 12(ప్రభాత ఉదయం) జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో జరుగుతున్న నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కొత్తకోట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిర్మాణపనులనుపరిశీలించారు. కొత్తకోట జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో సి. బి.ఎఫ్ నిధులతో నిర్మిస్తున్న ఆరు అదనపు తరగతి గదులు, బాలికల పాఠశాలలో డి. ఎం ఎఫ్.టి నిధులతో నిర్మిస్తున్న రెండు తరగతి గదులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి గోవిందు నాయక్, కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంఈఓ కృష్ణయ్య, పెబ్బేరు తహసీల్దార్ లక్ష్మీ, పంచాయతీరాజ్ ఏఈలు నరేష్, కార్తీక్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



పోలీసుల అదుపులో నిందితులు

## గంజాయి విక్రయిస్తున్న నలుగురు అరెస్ట్

బుద్వేల్, మార్చి12(ప్రభాత ఉదయం): లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్ప లో గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులను మైలార్ దేవుపల్లి పోలీసులు మంగళవారం సాయంత్రం అరెస్ట్ చేశారు. వారి నుంచి 300 గ్రాముల గంజాయి, మూడు ద్విచక్రవాహనాలు, మూడు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వివరాలను మైలార్ దేవుపల్లి ఇన్స్పెక్టర్ నరేందర్ వెల్లడించారు. బం డ్లగూడ నివాసి వెల్డింగ్ పనిచేసే సయ్యద్ అర్షద్ అలియాస్ చాకు(25), లక్ష్మీగూడ రాజీవ్ గ్రుహకల్పలో ఉంటు క్యాటరింగ్ పనులు చేసే మహ్మద్ ఖాజా సోహెల్(25), కోటి రాంనగర్ కు చెం దిన ఏసీ మెకానిక్ మహ్మద్ సల్మాన్ (19), రామనగర్ కు చెందిన ఫ్లవర్ డెకరేటర్ మహ్మద్ అమీర్ (19)లు లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం వచ్చింది. వెంటనే అక్కడికి వెళ్లి పరిశీలన చేయగా వారు నలుగురు గుజాయితో పట్టుబడ్డారు. ఈ దాడులలో డీఐ మక్సూద్ అలీ, ఎస్ఐ లు పైడి నాయుడు, చంద్రకాంత్. వెంకటరమణ, కానిస్టేబుళ్లు గోవర్ధన్, పాండు. వంశీ, జంగయ్య, శ్రీనివాస్ లు పాల్గొన్నారన్నారు.

## గోదుమలు, రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తుండగా పట్టుకున్న ఎస్ఓటీ పోలీసులు

బుద్వేల్, మార్చి12(ప్రభాత ఉదయం):రేషన్ బియ్యంతో పాటు గోదుమలను బ్లాక్ మార్కెట్ కు తలిస్తుండగా రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి..... సులేమాన్ నగర్ డివిజన్ చింతల్మెట్ ప్రాంతంలో అటోలో 16క్వింటాళ్ల గోదుమలు, రెండు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్లకు తరలిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు దాడులు చేసి ఆటోను, అటోలో ఉన్న గోదుమలు, రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం అత్తాపూర్ పోలీసులకు అప్పగించారు. కేసు దర్యాప్తు లో ఉంది.

## తెలంగాణ ప్రతినిధుల విషయం తేల్చండి

**చంద్రబాబుకు కొండా సురేఖ లేఖ**



హైదరాబాద్, మార్చి 12 (ప్రభాత ఉదయం): తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల అమలు విషయమై తితిదే అధికారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విన్నవించారు. ఈ మేరకు ఆమె బాబుకులేఖ రాశారు. 'తిరుమల వెంకన్న దర్శనం కోసం తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సిఫార్సు లేఖలను అనుమతించాలని నిర్ణయించడం సంతోషం కలిగించింది. అయితే, తితిదే అధికారులు మీ ఆదేశాలను సరిగ్గా పట్టించుకోవడం లేదు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఈ విషయంలో తితిదేకు సత్వరమే సూచనలు ఇవ్వాలని కోరుతున్నాం' అని చంద్రబాబుకు ఆమె విజ్ఞప్తి చేశారు.





## కాటేదాన్‌లో పోలీసుల తనిఖీలు

బుద్వేల్, మార్చి12(ప్రభాత ఉదయం): మైలార్ దేవుపల్లి ఇన్స్పెక్టర్ నరేందర్ ఆధ్వర్యంలో బుధ వారం సాయంత్రం కాటేదాన్ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. దుకాణాలు, ప్రధాన కూడళ్లలలో తనిఖీలు చేశారు. కాటేదాన్లో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు నివాసం ఉం టున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా ఈ తనిఖీలు చేశారు. దుకాణాలలో గుట్కాలు విక్రయిం చడం, గంజాయి విక్రయాలు జరుగుతున్న నేపద్యంలో తనిఖీలు చేస్తున్నామని ఆయన తెలి పారు. నకిలీ అహార పదార్థాలను అరికట్టడానికి ముందస్తు చర్యగా తనిఖీలు చేపట్టడం జరిగిం దన్నారు. అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించినట్లు తెలిపారు. మైలారేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి సంఘ విద్రోహక చర్యలకు పాల్పడినా, నకిలీ వస్తువుల తయారీ చేస్తున్నట్లు సమాచారం అందినా, గంజాయి లాంటి విక్రయిస్తున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

## భారీగా కల్తీ నిత్యవసర వస్తువుల పట్టివేత

**నకిలీ ఉత్పత్తుల తయారీ కేంద్రంపై దాడి చేసిన రాజేంద్రనగర్ ఎస్ఓటీ బృందం.**

**ఇద్దరు అరెస్ట్..షాంపు,వాషింగ్ పౌడర్,టీ పొడర్లు సీజ్**





రాజేంద్రనగర్,మార్చి 12(ప్రభాత ఉదయం) నకిలీ నిత్యవసర వస్తువులను తయారు చేసి వాటికి ప్రముఖ కంపెనీల లేబుల్స్ అంటించి వినియోగిస్తున్న కేంద్రంపై రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు.వివిధ రకాల కిరాణా వస్తువుల సీజ్ చేశారు.నిందితుడు పరారీలో ఉన్నాడని స్వాధీనం చేసుకున్న మిషనరీ,సామాగ్రిని ఎస్ఓటీ పోలీసులు మైలార్ దేవ్ పల్లి పోలీసులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ మధుబన్ కాలనీలో వీరేంద్ర ఘెహ్లోట్ గదిని అద్దెకు తీసుకోని అందులో నకిలీ కల్తీ వస్తువులు ఒరిజినల్ అన్నట్లుగా ప్యాకింగ్ చేసి మార్కెట్లో విక్రయాలు కొనసాగిస్తున్నాడన్నారు. షాంపు,వాషింగ్ పౌండర్,టీ పొదర్లు వివిధ వినియోగ వస్తువులపై లేబుల్ లను ఉపయోగించుకుంటున్నారన్నారు.ఈ మేరకు హిందూస్తాన్ యూనిలివర్ కంపెనీ మేనేజర్ ఖలీల్ అహ్మద్ ఎలాంటి అనుమతులు లేకుండా వస్తువులను తయారు చేసి తమ లేబుల్సను ఉపయోగిస్తున్నారని ఫిర్యాదు చేశాడన్నారు. నిందితుడు వీరేంద్ర ఘెహ్లోట్ పరారీలో ఉన్నాడని తెలిపారు.అతడి కోసం గాలిస్తున్నామని వెల్లడించారు.ప్యాకింగ్ మెటీరియల్,స్మాల్ మిషనరీ, మెటీరియల్స్ ను స్వాధీనం చేసుకున్నామన్నారు. కాపీ రైట్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లీం మహిళలు

## ఇఫ్తార్ విందులు సోదరభావాన్ని పెంపొందిస్తాయి



ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ తదితరులు

బుద్వేల్, మార్చి12(ప్రభాత ఉదయం): సులేమాన్నగర్ లో మంగళవారం రాత్రి జరిగిన దావత్ ఎ ఇఫ్తార్ విందులో రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు, ఎస్ఐలు చైతన్య, శ్రీను, వార్డు సభ్యులు మహ్మద్ గౌస్, మహ్మద్ తాహేర్ లు పాల్గొన్నారు. మోసిన్ నివాసంలో జరిగిన ఈ ఇఫ్తార్ విందులో మహిళలు సైతం సామూహిక ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతు, ఇఫ్తార్ మిందులు సోదరబావాన్ని పెంపొందిస్తాయన్నారు. పండుగలను ప్రశాతంగా జరుపుకోవాలన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ లో హిందు ముస్లింలు కలసి మెలసి ఉంటారని, ఇదే పద్దతిని కొనసాగించాలన్నారు.



## రైతులను మోసం చేసిన గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం

**బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి**

**నెట్టెంపాడు ఎండిన కాలువలో క్రికెట్ ఆడి నిరసన తెలిపిన బీజేపీ నాయకులు**

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి12(ప్రభాత ఉదయం)నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ర్యాలంపాడు రిజర్వాయర్ నుంచి యాసంగి పంటలకు వారబందీ పద్ధతిలో అందించే సాగునీరు సక్రమంగా అందడం లేదంటూ ఆరోపిస్తూ నెట్టెంపాడు కాలువలో బీజేపీ నాయకులు క్రికెట్ ఆడి నిరసన కార్యక్రమం చేపట్టారు. కేటిదొడ్డి మండలం కొండాపురం గ్రామ శివారులో గల 104 ప్యాకేజి కాలువను బుధవారం బీజేపీ నాయకులను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ..మహబూబ్ నగర్ ఎంపీ డికే అరుణ గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గద్వాల నియోజకవర్గంలో రెండు లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే లక్ష్యంగా ఆరోజు నెట్టెంపాడు ప్రాజెక్టు పనులను 90%శాతం పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులు పూర్తి చేయలేకపోయిందని ఆరోపించారు. వాస్తవంగా ర్యాలం పాడు 4 టీఎంసీ లు, గూడ్డెం దొడ్డి 1 టీఎంసీ, తాటికుంటా 1.45 టీఎంసీ, ముచ్చొనిపల్లి 1.45 టీఎంసీ, నాగర్ దొడ్డి 0.69 టీఎంసీ లు నిలువ ఉండాలి కానీ నేటికి ఏ రిజర్వాయర్ కూడా పూర్తి సామర్థ్యం లేకుండా రైతులను మోసం చేస్తున్నారు. పూర్తి సామర్థ్యం నిండితే ఖరీఫ్ కు 2 లక్షల ఎకరాలు, రబికి లక్ష ఎకరాలు నీళ్లు అందుతాయి.. కానీ ఖరీఫ్ లో లక్ష ఎకరాలకు రబి పంటకు అధికారుల లెక్క ప్రకారం 24 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు అందుతున్నాయని అన్నారు.. కానీ రైతుల పరిస్థితి ఏంది?.గద్వాల్ ,అల్లంపూర్ కు పూర్తిస్థాయి నీళ్లు అందాలంటే 104 ,105, 106, 107 ప్యాకేజీలు వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 104 ప్యాకేజ్ పూర్తి చేసి కొండాపురం ,కేటి దొడ్డి, నందిన్మే, ఇర్కిచేడు చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించాలని కోరారు. 107 చివరి ఆయకట్ట అయినా బలిగేరా, గట్టు ,మాచర్ల, ఇందువాసి, బొయిలగూడెం నీళ్లు ఇవ్వాలని అన్నారు. 99, 100 ప్యాకేజీలను పూర్తి చేసి 70 వేల ఎకరాలకు నీళ్ళందించాలని డిమాండ్ చేశారు. గట్టు ఎత్తిపోతల పథకం వెంటనే పూర్తి చేసి ఖరీఫ్ కు రెండు లక్షల ఎకరాలు, రబీ సీజన్‌కు ఒక లక్ష ఎకరాలకు నీళ్లు ఇచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. లేని పక్షంలో రైతుల పక్షాన పాదయాత్రతో న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ, మాజీ అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, మండల అధ్యక్షులు శ్రీపాద రెడ్డి చెనుగోని పల్లి శ్రీను,కెటి దొడ్డి మండల నాయకులు హనిమి రెడ్డి, ఎర్రబీమ్ రెడ్డి, నల్లారెడ్డి, మైల గడ్డ రాముడు, సాయన్న, రాముడు , దేవెందర్ రెడ్డి కృష్ణకాంత్, వాచానయక తదితరులు పాల్గొన్నారు.



# భవాని కాలనీ పార్క్, ఆలయ స్థలం కాపాడిన యువ కెరటం

## పార్క్, ఆలయ స్థలం కబ్జా కాకుండా బోర్డు ఏర్పాటుచేసిన మున్సిపల్ అధికారులు



మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్ ను కలిసిన భవాని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు



మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర ను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసిన కాలనీ ప్రతినిధులు



భవాని కాలనీలో ఆలయ స్థలం కు బోర్డు పెట్టిన అధికారులు



మార్కు స్థలం కబ్జా కాకుండా బోర్డు ఏర్పాటుచేసిన మున్సిపల్ అధికారులు

బండ్లగూడ, మార్చి 12(ప్రభాత ఉదయం) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ వార్డ్ లో భవాని కాలనీలోని పార్క్ స్థలం, దేవాలయం స్థలం కు కబ్జాక గురి కాకుండా మున్సిపల్ అధికారులు బోర్డు ఏర్పాటు చేశారు. కాలనీలో గల పార్కు, ఆలయ స్థలం, వాటర్ ట్యాంక్ స్థలాన్ని రక్షించాల్సిందిగా కాలనీకి చెందిన యువ కెరటాలు సమిష్టిగా ఆలోచించి గత కొంతకాలంగా మున్సిపల్ అధికారులకు విన్నపాలు అందజేస్తున్నారు. మున్సిపల్ అధికారులతో అనేకసార్లు సంప్రదించి, ప్రయత్నించిన తర్వాత బుధవారం మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి వాణి తమ బృందంతో చేరుకుని పార్క్ స్థలం (1034 గజాలు) , దేవాలయ స్థలం (600 గజాలు) వద్ద బోర్డులు ఏర్పాటు చేయించారు.అంతేగాక, త్వరలో పెద్ద స్థాయిలో అభివృద్ధి పనులు చేపడతామని మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర హామీ ఇచ్చారు. కాలనీ యువ నాయకత్వం చేసిన పోరాటానికి కమిషనర్ శరత్ చంద్ర అభినందించారు అనంతరం కమిషనర్ శరత్చంద్రను కాలనీ ప్రతినిధులు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. కాలనీ స్థలాలు కబ్జాకు గురికాకుండా సహకరించిన స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్ , టౌన్ ప్లానింగ్ అధికారి వాణి కు భవాని కాలనీ వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నైపుణ్యాభివృద్ధితోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

## తెలంగాణ ఉద్యానవర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ దండా రాజిరెడ్డి



పండ్ల తోటల క్షేత్రంలో పరిశోధనపై వైస్ ఛాన్సర్ రాజిరెడ్డికి వివరిస్తున్న డాక్టర్ పిడిగం సైదయ్య



పరిశోధన క్షేత్రం వద్ద ఉపకులపతి డాక్టర్ డి రాజిరెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ,విద్యార్థులు

రాజేంద్రనగర్, మార్చి12(ప్రభాత ఉదయం) రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థుల కు మధ్యాహ్న భోజనంలో అవసరమైన కూరగాయలు అలాగే పండ్లు సొంతంగా పాఠశాలలో పెంచుకోవడానికి 'ఉద్యాన మోడల్' అభివృద్ధి చేస్తున్నామని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు. ఆధునిక పరిజ్ఞానంతో కూడిన నైపుణ్యాభివృద్ధి తోనే విద్యార్థులు బంగారు భవిష్యత్తు సొంతం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఎక్క గ్రూపు ఫౌండేషన్తో కలిపి వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని మోజెర్లలో గల ఉద్యాన కళాశాల వేదికగా ఏర్పాటు చేసిన కెరీర్ ట్రైనింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పోటీ ప్రపంచంలో నైపుణ్యంతో పాటు పర్సనల్ డెవలప్మెంట్ ముఖ్యపాత్ర వహిస్తున్నాయని అన్నారు. ప్రతి కళాశాలలో పోటీ పరీక్షలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా ఉన్న నిపుణులతో కోచింగ్ ఏర్పాటు చేస్తాము అని వైస్ ఛాన్సర్ రాజిరెడ్డి అన్నారు.

### వేసవిలో మొక్కల సాంద్రత పెంచండి, నీటి కుంటలు నిర్వహించండి

అనంతరం ఉద్యాన విద్యార్థుల అవగాహన క్షేత్రాలను పరిశీలించి మొక్కల సాంద్రత పెంచితే వేసవిలో తోట పంటలను రక్షించ వచ్చని తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక భూములు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో భూసార పరీక్షలు చేపట్టిన తర్వాతే ఉద్యాన తోటలు పెంచుకోవాలన్నారు. ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో మామిడి, నేరేడు, దానిమ్మ, ఫిగ్, సీతాఫలం వంటి పండ్ల తోటల్లో అంటు మొక్కల ఉత్పత్తి చేసి రైతులకు అందిస్తామని తెలిపారు. తోటల్లో నీటి కుంటలు నిర్వహణతో వేసవిలో పంటలను కాపాడుకోవచ్చని డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు. ఉద్యాన ఆధారిత పరిశ్రమలు, వ్యాపారాత్మక అవకాశం ఉన్న ఉత్పత్తులపై దృష్టి సారించాలని విద్యార్థులను కోరారు. విద్యార్థి ఉద్యాన అంకుర పరిశ్రమల ఏర్పాటుకు యూనివర్సిటీ నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. విద్యార్థినులకు అదనపు గదుల నిర్మాణం త్వరలోనే చేపడతామని తెలిపారు. అన్ని ఉద్యాన పంటలపై అవగాహన కోసం వివిధ జిల్లాలు, రాష్ట్రాలకు స్టూడెంట్స్ ఎక్స్పోజర్ విజిట్స్ ఏర్పాటు చేస్తామన్నారు.

### అందుబాటులోకి భారత వాతావరణ కేంద్రం ఆటోమేటిక్ వెదర్ స్టేషన్

భారత వాతావరణ కేంద్రం ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ ప్రారంభించిన వైస్ ఛాన్సర్ త్వరలోనే ఖచ్చితమైన వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలతో రైతులకు చీడపీడల నివారణ, సాగులో మెలకువలు విశ్వవిద్యాలయం అందిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. నూతనంగా ప్రారంభించిన ఆటోమేటిక్ వెదర్ రిజిస్ట్రేషన్తో ఉష్ణోగ్రత, గాలిలో తేమ, వర్షపాతం, గాలి దిశ, సూర్యరష్మి, సంబంధించిన అంశాలు ఇక స్థానికంగా ఉద్యాన కళాశాల నుంచి రైతులకు జిల్లా వ్యాప్తంగా అందుతాయని తెలిపారు.కార్యక్రమంలో వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ భగవాన్, అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య, ఎస్టేట్ ఆఫీసర్ నాగేశ్వర్ రెడ్డి, అడ్వైజర్ వీరాంజనేయులు, డాక్టర్ షహనాజ్, పూర్ణిమ మిశ్రా, శ్రీనివాస్, శంకర్ స్వామి, గౌతమి, విద్యా, నవ్య శ్వేత, భాస్కర్, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# కోటరీ గుప్పిట్లో జగన్

## అందుకే బయటకు రాక తప్పలేదు

## మాజీ ఎంపి విజయసాయి రెడ్డి

## కాకినాడపోర్టుపై సిఐడి విచారణకు హాజరు



అమరావతి, మార్చి12(ప్రభాత ఉదయం) జగన్ చుట్టూ కోటరీ ఉందని.. ఆ కోటరీ వల్లే ఆయనకు తాను దూరమైనట్లు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. జగన్ మనసులో స్థానం లేదని తెలిశాక తన మనసు విరిగిపోయిందన్నారు. అందుకే పార్టీ నుంచి వెళ్లిపోతున్నానని జగన్కు చెప్పినట్లు సాయిరెడ్డి పేర్కొన్నారు. కాకినాడ పోర్టు అక్రమాల కేసులో సీఐడీ విచారణ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'కోటరీ నుంచి బయటపడితేనే జగన్కు భవిష్యత్తు ఉంటుంది. జగన్ చుట్టూ కొందరు నేతలు కోటరీగా ఏర్పడ్డారు. జగన్ను కలవాలంటే ఈ కోటరీకి లాభం చేకూర్చాలి. నాయకుడు అనేవాడు చెప్పుడు మాటలు నమ్మకూడదు' అని వ్యాఖ్యలు చేశారు. 'కాకినాడ పోర్టులో వ్యాపారం చేశారా? లేదా? అన్న విషయం తనకుకు తెలియదని సీఐడీ విచారణలో చెప్పానని అన్నారు. . గతంలో సీబీఐ, ఈడీ కేసుల్లో జేడీ లక్ష్మీనారాయణ నన్ను ఏ2గా చేర్చారు. ఇప్పుడు కాకినాడ పోర్టు కేసులో కూడా ఏ2 ఉంచారు. అంతే తప్ప నేను చేసిందేమీ లేదు.ఈ కేసు రిజిస్టర్ అయినప్పుడు వైసీపీలోనే ఉన్నాను. అప్పుడు నాకు పూర్తి వివరాలు తెలియవని అన్నారు. జగన్మోహన్రెడ్డిని కేసు నుంచి పక్కకు తప్పించడానికి మీరూ, విక్రాంత్రెడ్డి ప్రయత్నం చేస్తున్నారా' అని అడిగారు. అవన్నీ నాకు తెలియవని చెప్పాను. నేను ఒక్కటే చెబుతున్నా, మా అల్లుడు శరత్ చంద్రారెడ్డి కంపెనీ విషయంలో నేను జోక్యం చేసుకోను. ఎవరికీ ఉద్యోగం కూడా ఇవ్వమని అడగను. నాకు కుటుంబ బంధాలే ముఖ్యం. జగన్ మోహన్రెడ్డి ప్రమేయ ఉందా? అని అడిగారు. నాకు తెలిసినంత వరకూ కేవీరావు, శరత్ చంద్రారెడ్డికి డీల్ చేసింది.. కర్త కర్మ క్రియ విక్రాంత్రెడ్డేనని చెప్పాను. అవసరమైతే పిలుస్తామని అన్నారు. ఈ కేసు ఇక్కడితో ఆగినా, ఆగకపోయినా నాకు వచ్చే నష్టం లేదు. నేను కేవీరావుతో మాట్లాడినట్లు నిరూపించండి. నేను ఎవరి దగ్గరా ప్రతిఫలం ఆశించలేదని అన్నారు. వైసీపీలో ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులు నాకూ మా నాయకుడికి మధ్య అభిప్రాయ భేదాలు సృష్టించి, జగన్మోహన్రెడ్డి మనసు విరిచే ప్రయత్నం చేసి, విజయం సాధించారు. మూడున్నర సంవత్సరాల పాటు అవమానాలు పాలయ్యా. నేను దిగిన ప్రతి మెట్టు ఇంకొకరు పైకి ఎక్కడానికి ఉపయోగపడింది. దీంట్లో చాలా మంది పాత్రధారులు, సూత్రధారులు ఉన్నారు. ఈ పార్టీ నుంచి వెళ్లిపోయినందుకు నేను ఏవిధంగానూ నష్టపోవడం లేదు. చిత్తశుద్ధితో పనిచేశా. ఇప్పుడు కూడా జగన్మోహన్రెడ్డి బాగుండాలని కోరుకుంటున్నా. జగన్ చుట్టూ ఉన్న కోటరీ నుంచి ఎప్పుడు బయటపడతారో ఆ రోజు ఆయనకు భవిష్యత్ ఉంటుంది. ఇంతకన్నా ఏమీ చెప్పలేనని అన్నారు.

# కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాలు

## పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి






గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి12(ప్రభాత ఉదయం)ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి మొదటి విడతగా 23 మంది విద్యార్థులకు కంటి అద్దాలను జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పంపిణీ చేశారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు కంటి అద్దాలను స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సంతోష్ కంటి అద్దాలను పంపిణీ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరోగ్య సమస్యలు తలెత్తకముందే విద్యార్థులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యల పట్ల వైద్యాధికారులు అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త కార్యక్రమాలైన నేషనల్ ప్రోగ్రాం ఫర్ కంట్రోల్ బ్లైండ్ నెస్/రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ పాఠశాలల్లో 5వ తరగతి నుండి 10వ తరగతి చదువుకుంటున్నా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి 1784 ముందు విద్యార్థులు కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. మొదటి విడతగా 361 మంది విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీలో భాగంగా ఈరోజు బాలికల ఉన్నత పాఠశాలలో 23 మంది విద్యార్థులకు మొదటి విడతగా కంటి అద్దాలను పంపిణీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఆర్ బి ఎస్ కే పథకం కింద విద్యార్థులకు కంటి సమస్యలు, అనిమియా ఇతర ఆరోగ్య సమస్యలను వైద్యనిపులతో గుర్తించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఆరోగ్య సమస్యలను అధిగమించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత విద్యా కోసం జిల్లాలో అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రతి మండలంలో పదవ తరగతి అనంతరం ఇంటర్, డిగ్రీ విద్యతో పాటు వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యాపరంగా వెనుకబడిన గట్టు కేటి దొడ్డి మండలాల నుండి 9 మంది విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధించడం జరిగిందని, ఒక విద్యార్థికి గద్వాల మెడికల్ కళాశాలలోనే సీట్ లభించింది అని అన్నారు. విద్యార్థులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. బాలికల పాఠశాలలో మరుగుదొడ్లు సరిపోవడం లేదని ఒక విద్యార్థి జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోగా, వెంటనే జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అదనపు మరుగుదొడ్ల నిర్మాణం కోసం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం మరియు ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల నుండి నిధులు కేటాయించి మరుగుదొడ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈనెల 21వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలు బాగా రాసి 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానించడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు.గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో వైద్యాధికారులతో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కేటి దొడ్డి మండలంలో 25 ఎకరాల స్థలంలో రూ. 200 కోట్లతో గురుకుల పాఠశాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కృషితో జిల్లాలోని అన్ని మండలాలలో 40 శాతం విద్యను అభివృద్ధి పరచడం జరిగిందని, ఇందులో భాగంగా గట్టు మండలంలోని 9 మంది విద్యార్థులు మెడిసిన్ కు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లాలో మెడికల్ కళాశాలతో పాటు ప్యారా మెడికల్ కళాశాల, ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను మంచి విద్యను అందించేందుకు ప్రోత్సహించి పాఠశాలలకు పంపాలని కోరారు. జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల తప్ప అన్ని రకాల కళాశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉన్నత విద్యకు దూరప్రాంతాలకు వెళ్లకుండా గద్వాల జిల్లాలోని అన్ని సదుపాయాలతో ఉన్నత విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈనెల 21వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహురుద్దీన్, వైద్యశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం: మౌనిక మల్లేష్

### విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్

కొత్తకోట, మార్చి 12(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మండల మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గుండ్రాతి వామన్ గౌడ్ తో కలిసి వాటర్ బాటిల్స్ అందజేశారు. బుధవారం దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు రామకృష్ణాపురం గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు మూలమల్ల యుగంధర్ రెడ్డి అడిగిన వెంటనే మండల మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ పాఠశాల విద్యార్థి విద్యార్థినీలకు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని వారికి వాటర్ బాటిల్స్‌లి విద్యార్థులకు బహుకరించారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ,ఉమ్మడి జిల్లా సి డి సి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి ,విద్యా కమిటీ చైర్మన్ జరీనా, నాటవెల్లి మాజీ సర్పంచ్ నగేష్, రాయినిపేట మాజీ సర్పంచ్ ఆకులక శ్రీనివాస్ , మాజీ ఎంపీటీసీ గోవిందు, మాజీ వైస్ ఎంపీపీ రాములు , సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ ,ఉప సర్పంచ్ శివప్రసాద్ , మాజీ ఉపసర్పంచ్ జగదీష్, సంపత్ కుమార్ రెడ్డి ,మాజీ గ్రామపంచాయతీ సభ్యులు భరత్ యాదవ్, ఎస్ కె మహమూద్ సత్య రెడ్డి ,మున్నూరు భాస్కర్, గఫార్, బండారి నరసింహ, షకీల్ ,చిన్న నాగేష్ హైపాదిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమ్ రావు ఉపాధ్యాయ బృందం లత టీచర్ రజిత టీచర్ శరత్ ఎల్ రమేష్ అంగన్వాడీ టీచర్స్ నిర్మలమ్మ ,శ్రీదేవి , విద్యార్థి విద్యార్థినీలు ఇలాంటి సేవా కార్యక్రమం చేసినందుకు మాజీ ఎంపీపీ మౌనిక , లిఉపాధ్యాయులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కొత్తకోట మండల నాయకులు

### నూతన వధూవరులు ప్రీతి రెడ్డి, భరత్ చంద్రారెడ్డిలను ఆశీర్వదించిన నాయకులు

భూత్పూర్, మార్చి12(ప్రభాత ఉదయం) దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి కూతురు ప్రీతి రెడ్డి వివాహంభరత్ చంద్రారెడ్డి ల హైదరాబాదు నగరంలో ఇటీవల ఘనంగా జరిగింది. బుధవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి స్వగ్రామమైన భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామంలో సాంప్రదాయంలో భాగంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో కొత్తకోట మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, మాజీ సి డి సి చైర్మన్ చెన్నకేశవరెడ్డి, రామకృష్ణాపురం బిఆర్ఎస్ అధ్యక్షులు మూలమల్ల యుగంధర్ రెడ్డి , నాయకులు గులాబీ గోవింద్, అద్వానీ శీను ,చాంద్ బాషా లు పాల్గొన్నారు.



## ఘనంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రశాంత్ కూతురు వివాహం

### నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

కొత్తకోట, మార్చి 12(ప్రభాత ఉదయం) వనపర్తి రోడ్ మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ కూతురు ఘనంగా జరిగింది. కొత్తకోట పట్టణ కేంద్రంలో జరిగిన ఈ వివాహ వేడుకలకు మాజీ మార్కెట్ చైర్మన్లు ఎస్ జె వెంకటనారాయణ, మూలమల్ల భీమ్ రెడ్డి , బాల నారాయణ, మాజీ ఎంపీపీ మదనాపురం పద్మావతి వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ ఎద్దుల కృష్ణయ్య, పి సోమేశ్వర్ ,మాజీ ఎంపిటిసి నాగన్న ,జి ప్రశాంత్ ,వెంకటేష్ ,ఈ కృపాకర్ రెడ్డి, రామచంద్రయ్యలు హాజరై నూతన వధవరులను ఆశీర్వదించారు.

## డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను తరలించొద్దు



గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి12(ప్రభాత ఉదయం)ఆటో, బొలేరో డ్రైవర్లు పరిమితికి మిం చి ప్రయాణికులను, కూలీలను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా రవాణ శాఖ అధికారి టి.వెంకటేశ్వర్ రావు హెచ్చరించారు. డీటిఓ ఆదేశాల మేరకు బుధవారం ఎంవీఐ అధికారులు ఆయా మండలాల పరిధిలో పరిమితికి మించి కూలీలను తరలిస్తున్న ఆటో, బొలేరో వాహనాలను తనిఖీలు చేశారు. ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంవీఐ మాట్లాడుతూ... ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని ప్రమాదాల బారిన పడొద్దన్నారు. ద్విచక్ర వాహనాలపై ఇద్దరే ప్రయాణం చేయాలని, ముగ్గురు ప్రయాణించి ప్రమాదాలను కొని తెచ్చుకొవద్దన్నారు.

# కిడ్నీ వ్యాధుల పెరుగుదలపై హెచ్చరిక

### హైదరాబాద్‌లో అవగాహన కల్పిస్తున్న స్టార్ హాస్పిటల్స్ గ్రూప్




హైదరాబాద్, మార్చి 12(ప్రభాత ఉదయం)క్రానిక్ కిడ్నీ వ్యాధి ఇప్పుడు హైదరాబాద్‌లో ఒక ప్రధాన ఆరోగ్య సమస్యగా మారింది. ఈ వ్యాధి గురించి ప్రజలకు సరైన అవగాహన కల్పించడంతో పాటు ముందస్తు చికిత్స చర్యలు తీసుకోవడం ఎంతో కీలకం. హైదరాబాద్‌లో పెరుగుతున్న క్రానిక్ కిడ్నీ వ్యాధి సమస్య భారతదేశంలో 10 లక్షల మందిలో సుమారు 800 మంది క్రానిక్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. హైదరాబాద్ జనాభాలో దాదాపు 8,800 మంది CKDతో బాధపడుతూ డయాలసిస్ లేదా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ అవసరాన్ని ఎదుర్కొంటున్నారు.

"ఇటీవల CKD కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. చిన్న వయస్సులోనే తీవ్రమైన కిడ్నీ వ్యాధులు వస్తున్నాయి. ఈ సమస్యను ఎదుర్కోవాలంటే ప్రజల్లో అవగాహన పెంచి, ప్రారంభ దశలోనే వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యవసరం."

–డా. గందే శ్రీధర్ , సీనియర్ కన్సల్టెంట్, నెఫ్రాలజీ, ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ ఎ డైరెక్టర్ – నెఫ్రాలజీ, ట్రాన్స్‌ప్లాంట్, స్టార్ హాస్పిటల్స్ గ్రూప్, హైదరాబాద్

**హైదరాబాద్‌లో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స**

ప్రతి సంవత్సరం హైదరాబాద్‌లో సుమారు 1,200 కిడ్నీ మార్పిడి (కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్) శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి. ఇది 12% నుండి 16% వృద్ధి చెందుతోంది. 2025 నాటికి, ఈ సంఖ్య 1,400కి పెరిగే అవకాశం ఉంది, అంటే మరిన్ని మంది రోగులకు అధునాతన చికిత్సలు అవసరం అవుతున్నాయి.

CKD ఉన్న చాలా మంది రోగులు ట్రాన్స్‌ప్లాంట్ గురించి భయపడుతూ, డయాలసిస్‌పై ఆధారపడిపోతున్నారు. స్టార్ హాస్పిటల్స్‌లో, మేము ప్రపంచ స్థాయి చికిత్సలు అందిస్తున్నాము, ముఖ్యంగా ABO- అనుకూలం కాని (ABO-incompatible) మరియు స్వాప్ (Swap) కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌లు వంటి అధునాతన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి."

డా. గుంటపల్లి చిన్న మాలకొండయ్య, కన్సల్టెంట్, యూరాలజీ, స్టార్ హాస్పిటల్స్, బంజారాహిల్స్

CKD పెరుగుదలకు కారణాలు
మధుమేహం (Diabetes)
రక్తపోటు (Hypertension)
అధిక బరువు (Obesity)

ఈ వ్యాధులు కిడ్నీ పనితీరును క్రమంగా దెబ్బతీస్తాయి. ముఖ్యంగా హైదరాబాద్‌లో ఈ ఆరోగ్య సమస్యలు పెరుగుతుండటంతో, కిడ్నీ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం.

CKDను నిరోధించాలంటే, ప్రజలు వార్షిక ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, జీవన శైలిని మార్చుకోవడం చాలా అవసరం. మొదటి దశలోనే చికిత్స తీసుకుంటే, కిడ్నీ సమస్యలను తగ్గించుకోవచ్చు."

డా. జ్యోత్స్న, సీనియర్ కన్సల్టెంట్, నెఫ్రాలజీ, ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ ఎ హెడ్ – నెఫ్రాలజీ, ట్రాన్స్‌ప్లాంట్, స్టార్ హాస్పిటల్స్, బంజారాహిల్స్

**స్టార్ హాస్పిటల్స్ అవగాహన కార్యక్రమాలు:**

అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం సందర్భంగా (World Kidney Day), స్టార్ హాస్పిటల్స్ ప్రేరణాత్మక అనుభవాలు: జీవిత విజయ కథనాలు (Stories of Hope: Celebrating Life) అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది.

ఈ కార్యక్రమంలో 30 ఏళ్ల క్రితం కిడ్నీ మార్పిడి చేసిన రోగి, మూడవ ట్రాన్స్‌ప్లాంట్ అనంతరం సాధారణ జీవితాన్ని గడుపుతున్నాడు. మరో మహిళ, 5 ఏళ్ల క్రితం కిడ్నీ మార్పిడి అనంతరం, విద్యను పూర్తి చేసుకుని, పెళ్లి చేసుకుని, తల్లిగా మారింది. ఈ అనుభవాలు ట్రాన్స్‌ప్లాంట్ తర్వాత కూడా మంచి జీవితం గడపవచ్చని తెలియజేస్తాయి. కిడ్నీ వ్యాధులపై అవగాహన పెంచడం, సమయానికి సరైన వైద్యం పొందడం ఎంతో ముఖ్యమని ఈ కార్యక్రమంలో నిపుణులు ప్రస్తావించారు.

**స్టార్ హాస్పిటల్స్‌లో ఆధునిక కిడ్నీ మార్పిడి పద్ధతులు**

స్టార్ హాస్పిటల్స్‌లో, ABO- అనుకూలం కాని (ABO-incompatible) మరియు స్వాప్ కిడ్నీ మార్పిడి లాంటి అత్యాధునిక శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయి. 30% కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌లు ఈ కొత్త పద్ధతుల ద్వారా జరుగుతున్నాయి, దీని ద్వారా సరైన రక్త సమతుల్యత లేని రోగులకూ మార్పిడి అవకాశం కలుగుతుంది.

**మీ కిడ్నీలు ఆరోగ్యంగా ఉన్నాయా?**

2025 ప్రపంచ కిడ్నీ దినోత్సవం థీమ్ – Are Your Kidneys OK?

ఈ సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడానికి, స్టార్ హాస్పిటల్స్ ప్రత్యేక సికెడి స్క్రీనింగ్ ప్యాకేజీలు అందిస్తోంది.

కిడ్నీ ఆరోగ్యంపై సరైన అవగాహన పెంచుకోవడం, డయాలసిస్, మార్పిడి వంటి చికిత్సలను అర్థం చేసుకోవడం, మరియు ప్రాథమిక దశలోనే పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందుకోవచ్చు.స్టార్ హాస్పిటల్స్ దక్షిణ భారతదేశంలో ప్రముఖ నెఫ్రాలజీ %a% ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్. అత్యాధునిక వైద్య సదుపాయాలతో, అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల సహాయంతో రోగులకు ఉత్తమమైన చికిత్స అందిస్తున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు








గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి12(ప్రభాత ఉదయం)మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరు మహిళ సాధికారతకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, జిల్లాలో 30 నుండి 40 మంది మహిళా అధికారులు వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇందులో జిల్లా అధికారులుగా, ఎంపీడీవోలు, తహసిల్దార్ లుగా విధులను నిర్వహిస్తున్నారని, రాజకీయంగా కూడా మహిళలు రాణించేందుకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలుగా రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఎంపీ, ఎమ్మెల్యే కోటాలలో కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆకాంక్షించారు.మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించి, మహిళా అభివృద్ధికి తోడ్పడాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం ఉచిత సేవలు, విద్య, ఉపాధి అవకాశాలు అందిస్తుందని తెలిపారు. మహిళల సాధికారత కోసం 33 శాతం విద్యా అవకాశాలు, 33 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రోత్సహించబడుతోందన్నారు. అందరూ దీనిని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని సూచించారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా అరికట్టడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కొరకు అవగాహన కల్పించి, బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలని సూచించారు. మహిళలకు తగిన విద్య, ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం అందించడంతో పాటు, వారి ప్రత్యేక ప్రతిభను గుర్తించి సమాన అవకాశాలు కల్పించాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో సమాన హక్కులు పొందుతూ, తమ ప్రతిభను చాటుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా మహిళలకు జిల్లా కలెక్టర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని, ఆ దిశగా మహిళలకు వారి అభిరుచి మేరకు సంక్షేమ పథకాలను రూపొందించి అందించడం జరుగుతుందని అన్నారు. మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరు మహిళా సాధికారతకు తోడ్పడాలని కోరారు.జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ, మహిళల పాత్ర సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిందని, పురాణాలలో కూడా మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఉందని అన్నారు. మహిళలు, గర్భిణి స్త్రీలు ఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మంచి పౌష్టిక ఆహారాన్ని అందజేయడం జరుగుతుందని అన్నాను. మహిళలు ఆరోగ్యంగా ఉంటే దేశం అభివృద్ధి చెందుతుందని, సతి సహగమనం నుండి వీర నారులుగా మహిళలు అభివృద్ధి చెందారని అన్నారు. మహిళల పట్ల చులకన భావం ఉండకూడదని, ఇందిరాగాంధీ లాంటివారు దేశాన్ని పాలించడం జరిగిందని గుర్తు చేశారు. మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కలిగిస్తే ప్రపంచంలో భారతదేశం అభివృద్ధి చెందే విధంగా మహిళలు ముందుకు సాగుతారని అన్నారు. కుటుంబంలో కొడుకుతో సమానంగా కూతురును చూసుకోవాలని అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, నిర్వహించిన వివిధ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విజేతలకు, మహిళ ఉద్యోగినులకు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునంద, డీసీపీఓ నర్సింలు, మహిళా అధికారులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి వృథా.. వ్యక్తికి ఫైన్!

### వారం వ్యవధిలో రెండో ఘటన

### ఇలాంటి పనులకు పాల్పడితే చర్యలు తప్పవన్న అధికారులు



జలమండలి శుద్ధిచేసిన నీటితో వాహనం శుభ్రం చేసిన ఈ ఇంటి యజమాని

ఖైరతాబాద్, మార్చి 12(ప్రభాత ఉదయం) జల మండలి సరఫరా చేసే తాగునీటిని ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 5వ తేదీన జూబ్లీహిల్స్ తో తన ఇంటి ముందు తాగునీటితో బైక్ వాష్ చేసిన వ్యక్తికి ఫైన్ వేయగా.. తాజాగా ఇలాంటి పనే చేసిన వ్యక్తికీ జరిమానా విధించారు.జూబ్లీహిల్స్ లో తాగునీటితో బైక్ వాష్ చేసిన ఘటన తర్వాత.. జలమండలికి తాగునీటి వృథాపై ఫిర్యాదులు అందుతున్నాయి. కస్టమర్ కేర్ కు ఫోన్ చేయడంతో పాటు ఆయా ప్రాంతాల్లో నేరుగా అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. దీంతో జీఎంలు తమ పరిధిలో.. తాగునీరు సరఫరా చేసే సమయంలో తమ సిబ్బందితో ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేయిస్తున్నారు. ఎవరైనా తాగునీరు వృథా చేసినట్లు గమనిస్తే.. వెంటనే నోటీసులు జారీ చేసి జరిమానా విధిస్తున్నారు. అందులో భాగంగానే.. ఓ అండ్ ఎం డివిజన్–6 జీఎం హరిశంకర్.. తమ మేనేజర్ తో కలిసి తనిఖీలు చేస్తుండగా.. జర్నలిస్టు కాలనీలో ఇంటి నెంబర్. 8–2–293/82/%జీ/ూ%/20 గల యరత శోభ అనే వినియోగదారులు తాగునీటితో వాహనం శుభ్రం చేయడం గుర్తించారు. దీంతో జలమండలి నిబంధనలు ఉల్లంఘించినందుకు వారికి రూ.1000 ఫైన్ వేశారు. ఎవరైనా ఇలాంటి పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.







## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, మార్చి 12(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ కుమార్తె వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్, సతీమణి కవిత రెడ్డి తో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం శివన్న కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, తదనంతరం గ్రూప్ వన్ ఫలితాల్లో సత్తా చాటిన మండ్ల పవన్ కుమార్ కు ఎమ్మెల్యే జిఎంఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... విద్య తోనే సమాజం, కుటుంబం అభివృద్ధి చెందుతుందని అందుకోసం పిల్లల తల్లిదండ్రులు విద్యావంతులుగా తీర్చిదిద్ది ఉన్నత స్థానంలో ఉండే విధంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608